
ప్రజాశక్తి

బుధవారం 1 ఫిబ్రవరి 2023 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

జాతీయ రహదారుల విస్తరణపై సమీక్ష



సమావేశంలో ఆర్అండ్ బి అధికారులతో మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారులు బెంగుళూరు- చెన్నై ఎక్స్ప్రెస్ హైవే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జెసి మీటింగ్ హాల్లో జాతీయ రహదారుల అభివృద్ధి పీడీ కీర్తిక్రెడ్డితో కలిసి జిల్లాలో జరుగుతున్న రహదారి పనులు, బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే పనులకు సంబంధించి భూసేకరణపై ఎన్హెచ్ అధికారులు, మండల తహశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో చిత్తూరు నుంచి తచ్చూరుకు వెళ్లే జాతీయ రహదారికి సంబంధించి రైతులతో మాట్లాడి భూసేకరణ పనులను వేగంగా జరిగేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. భూములు అందజేసిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. మన నుండి సంబంధించిన బ్యాంకులకు పంపడమైనదని, బ్యాంకులు రైతుల ఖాతాలకు జమచేయడం ఆలస్యం చేస్తున్నారని ఆర్డీఓ జేసికి తెలియజేశారు. దీంతో జెసి సబంధిత బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వెంటనే రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ పూర్తిచేసి పనులను వేగవంతం చేయాలన్నారు. బెంగులూరు, చెన్నై ఎక్స్ప్రెస్హైవే పనులకు సంబంధించి ఏమైె చిన్నచిన్న సమస్యలుంటే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలన్నారు. రైతుల నుండి భూసమస్యలుంటే సంబంధిత ఆర్డీఓలు, తహశీల్దార్లు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తూరు రెవెన్యూ డివిజన్ అధికారిణి రేణుక, జాతీయ రహదారుల విస్తరణ అధికారులు, సంబంధించిన తహశీల్దార్లు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తద్వారా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని ఈ అంశంపై పంచాయతీ సెక్రటరీలు కచ్చితంగా దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈఓపిఆర్డిలు, పంచాయతీ సెక్రటరీతో పంచాయతీస్థాయిలో చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ, ట్యాక్స్ కలెక్షన్, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పురోగతి, పంచాయతీల ఆదాయం పెంపు తదితర అంశాలపై డిపిఓ లక్ష్మీ, డిపిఎంఓ షణ్ముగంలతో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులభారిన ప్రజలుపడకుండా ముందస్తుగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై, సురక్షిత మంచినీరు సరఫరాపై పంచాయతీ సెక్రటరీలు దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం తాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని, దీనితో పాటు తాగునీటి సరఫరాకు సంబంధించిన పైపులైను లీకేజీ, చిన్నపాటి రిపేర్లు వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తద్వారా ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఎక్కువగా అవకాశాలు కలవన్నారు. గ్రీన్అంబాసిడర్ల సహాయంతో తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్టు తయారీ, దాని ఆదాయవనరుగా మార్చే విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు.

స్థలాలు లేవు..?

- వాగులు, వంకలే శ్మశాన వాటికలు
- సర్దుకోవాలంటున్న రెవెన్యూ అధికారులు



నీవానది ఒడ్డున ప్రహరీ గోడ కూడా లేకుండా ఉన్న పెద్దహరిజనవాడ దళితుల శ్మశాన వాటిక

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : దశాబ్దాలుగా శ్మశాన స్థలాలకు నోచుకొని ఎస్సీ,ఎస్టీలు వాగులు, వంకలు, రోడ్డు పొరంబోకు స్థలాలు శ్మశానాలుగా మార్చుకొని అంత్యక్రియలు నిర్వహించుకుంటూ వస్తున్నారు. ఇలా ఏర్పాటు చేసుకున్న శ్మశానాలను కూడా ఆక్రమించుకోవం, వాటికి దారి లేకుండా చేస్తున్నారంటూ జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి ఫిర్యాదులున్నాయి. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు, సెంటు భూమి లేకున్నా చచ్చాక పూడ్చేందుకు శ్మశాన స్థలాలను కేటాయించాలంటూ దళిత సంఘాలు, అభ్యుదయవాదులు, వామపక్ష పార్టీలు సుదీర్ఘకాలంగా పోరాటాలు చేస్తున్నే ఉన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి ఎస్సీ,ఎస్టీల కోసం ప్రత్యేక శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని జీవో జారీ చేసింది. ఎస్సీ,ఎస్టీలు నివశిస్తున్న ప్రాంతాల్లో శ్మశానవాటికల పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో ఇంకేముంది మన వాడలకు ప్రత్యేక శ్మశాన వాటికల్లోస్తాయని సంబరపడ్డ దళితులు, గిరిజన ఆశలు నెరవేరేలా లేవు. ప్రస్తుతం ఉన్న వాగులు, వంకల్లో ఉన్న వాటినే చూపుతూ రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

స్థలాల గుర్తింపులో అలసత్వం..

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలు నివశిస్తున్న ప్రాంతాల్లో శ్మశాన వాటికలున్నాయా లేవా అనే విషయాన్ని గుర్తించాలి. శ్మశాన వాటికలుంటే ఫోటోలు తీసి జియో ట్యాగింగ్ చేయాలి, హద్దులు నిర్ణయించి ఆ స్థలానికి ఏ ప్రాంతం వారికి శ్మశాన స్థలం కోసం కేటాయించారో వివరాలు తెలుపుతూ బోర్డు ఏర్పాటు చేయాలి. ఈ పని అంతా ఆ మండల పరిధిలోని తహశీల్దార్ సర్వేయర్, వీఆర్ఒ, సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహించాల్సి ఉటుంది. అయితే ఇతర పనులకు ప్రాధాన్యత ఇస్తున్న రెవెన్యూ సిబ్బంది. ఎస్సీ,ఎస్టీల శ్మశానవాటిక స్థలాల గుర్తింపు అలసత్వం చేస్తున్నట్లు పలువురు దళత సంఘాల నేతలు అరోపిస్తున్నారు.

వాగులు వంకలే...

ఎస్సీ,ఎస్టీలకు శ్మశాన వాటికల కేటాయింపులపై రెవెన్యూ అధికారులు శ్రద్ద చూపకపోగా వాగులు, వంకలే శ్మశాన వాటికలుగా చూపుతున్నారు. కొన్నిప్రాంతాల్లో ప్రభుత్వస్థలం లేదంటూ చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు రూరల్ మండలం దిగువ మాసాపల్లిలో ఐదు దళితవాడలకు శ్మశాన వాటికలు లేవు. ఈ దళితవాడల్లో సర్వే చేసిన వీఆర్ఓ వాగులు, వంకలు స్మశాన వాటికలున్నట్లు నివేధిక అందించారు. ఇలా ఒక్క దిగువమాసాపల్లె కాదు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వాగులు, వంకలే దళిత, గిరిజనులు శ్మశాన వాటికలుగా గుర్తించి పై అధికారులకు సమాచారం ఇస్తున్నట్లు దళితులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో జానకారపల్లి, పెద్ద హరిజనవాడ, కాజూరు ప్రాంతాల్లో దళితుల పెద్దసంఖ్యలో నివశిస్తున్నారు. జానకారపల్లి వాసుల శ్మశానవాటికలో వర్షం వస్తే వర్షపు నీటితో నిండిపోతుంది. మురికినీరు శ్మశానవాటిలో వదిలేశారు. ప్రహరిగోడలేదు, కాజూరు దళితవాడకు స్మశాన వాటిక లేకపోవడంతో బెంగుళూరు- చిత్తూరు ఓవర్బ్రిడ్జి నీవానది, వేలూరు- బెంగుళూరు బైపాస్ రోడ్డుకు పక్కన ఉన్న రోడ్డు పొరంబోకు స్థలంలో అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారు. పెద్ద హరిజనవాడ వాసులు కైలసపురం వద్ద నీవానది ఒడ్డున అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సిన దుస్థితి.

జిల్లా కేంద్రంలోని దళితవాడలకు శాశ్వతంగా శ్మశానవాటికల్లేవు. తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న వాటికి ప్రహరీ గోడులేదు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలంటూ ఇచ్చిన జీవోతోనైనా శాశ్వత శ్మశాన వాటికలు ఏర్పాటు చేసి తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న శ్మశాన వాటికలు ఆక్రమణలకు గురికాకుండా ప్రహరీ గోడలు ఏర్పాటు చేయాలని పలువురు దళిత సంఘాల నేతలు కోరుతున్నారు.

జీవో ఇచ్చి ఊరుకుంటే ఎలా..

ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక శ్మశానాలు ఏర్పాటు ఏర్పాటు చేస్తామంటూ ప్రభుత్వం జీవో ఇచ్చినంత మాత్రన సరిపోదు. దళితవాడల్లో ఉన్న ప్రభుత్వ భూములతో పాటు అన్యాక్రాంతమైన భూములకు గుర్తించి శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలి. ఉన్న వాటికి ప్రహరీగోడల నిర్మాణం చేపట్టాలి. వాగులు, వంకలు స్మశాన వాటికలుగా చూపడం సరికాదు. ఏ దళిత, గిరిజవాడకు శ్మశానం లేదనే ప్రశ్నితలెత్తకుండా రెవెన్యూ సిబ్బంది సర్వేచేసి శ్మశానవాటికల ఏర్పాటుకు స్థలాలను చూపాలి.

- కాంజివరం సురేంద్రన్, జిల్లా ప్రధాన కార్యదర్శి, దళిత, ప్రజాసంఘాల ఐక్య వేదిక

భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందిద్దాం: కమిషనర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. నేషనల్ క్లీన్ ఎయిర్ పోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరపాలక కార్యాలయంలో మంగళవారం కెపాసిటీ బిల్డింగ్ అండ్ పబ్లిక్ అవుట్రీచ్ వర్క్షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కమిషనర్ అరుణ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా గాలిలో కర్బన ఉగ్గారాలు ఎక్కువగా, ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్న నగరాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గాలి నాణ్యతను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా చిత్తూరు నగరంలోని ప్రధాన కూడళ్లలో పచ్చదనం పెంచడంతో పాటు, వాటర్ ఫౌంటైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నగర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని, ఉద్యానవనాలను అభివద్ధి చేసే పనులను విస్తతంగా చేపడుతున్నట్లు వివరించారు. కార్పొరేట్ కంపెనీలు సైతం సామాజిక బాధ్యతగా తమవంతు సహకారాన్ని నగరపాలక సంస్థకు అందివ్వాలని కోరారు. ఈసందర్భంగా గాద్దంకి జాతీయ వాయునియంత్ర మండలి శాస్త్రవేత్తలు గాలినాణ్యతను పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై పలు పరిశ్రమల ఉద్యోగులు, వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీసీబీ పర్యావరణ ఇంజనీర్ నరేంద్ర, శాస్త్రవేత్త సుధాకర్, ఎన్ఏఆర్ఎల్ టెక్నికల్ అడ్వైజర్లు వికాస్ సింగ్, హరీష్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఆర్టీవో, పరిశ్రమలశాఖ, వ్యవసాయశాఖ నుంచి అధికారులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్లు త్వరగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

జిల్లాలో మున్సిపాలిటిలలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ హెల్త్సెంటర్లను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ మునిసిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చిత్తూరు, నగరి, పలమనేరు, పుంగనూరు, కుప్పం మునిసిపల్ కమిషనర్లతో అర్బన్ హెల్త్ సెంటర్ల పురోగతి, టిడ్కో ఇండ్ల మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు నగర పాలక పరిధిలో నిర్మాణ పనులు పూర్తిచేసిన అర్బన్ హెల్త్సెంటర్లను ప్రజలకు అందుబాటులో తీసుకునిరావాలని, పుంగనూరు, కుప్పం, పలమనేరు మున్సిపాలిటిలలో జరుగుతున్న హెల్త్సెంటర్ నిర్మాణపనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. టిడ్కో ఇండ్ల వద్ద మౌలిక వసతుల కల్పనపై కమీషనర్లు శ్రద్ధపెట్టాలని, మునిసిపల్ పరిధిలో ఆదాయం పెంపును అవసరమైన పన్నుల వసూళ్ళ పై చర్యలు చేపట్టాలన్నారు



వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న కలెక్టర్

భక్తిశ్రద్ధలతో గంధం మహోత్సవం



ప్రజాశక్తి-గూడూరు: గూడూరులోని హజరత్ సయ్యద్ ముషర్రఫ్ అలీషా చిష్టి ఉల్ ఖాదరి 13వ ఉరుసు దర్గాను సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం మధ్యాహ్నం, రాత్రి భోజన వసతి ఏర్పాటు చేశారు. దర్గా పీఠాధిపతి ఖదీర్ అలీషా చేతుల మీదుగా వారి కుమారుడు తజమ్ముల్ షరీఫ్ గంధాన్ని పురవీధుల్లో ఊరేగింపుగా దర్గా వద్దకు చేర్చారు. రాత్రి 11 గంటల నుంచి నవాజ్ చిష్టి రజియా సుల్తానాల బందంచే ఖవ్వాలి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి ఖదీర్ అలీషా చిష్టి, మగ్దూమ్ అలీ షా చిష్టి ఉల్ ఖాదరి, ఏజాజ్ షరీఫ్, ఆరిఫ్ షరీఫ్, హుస్సేనీ చిష్టి, ఖమర్ అలీ షా, బాసిత్ అలీ షా చిష్టి, ఖాదర్ హుస్సేన్, కరీముల్లా షా చిష్టి, అరిపుల్లా ఖాదరి, గౌసే మస్తాన్ ఖాదరి, బాబు, నజీర్, నాజర్, నాసర్, రేష్మ హోటల్ గౌస్, జావేద్, సాబ్జాన్, నిసార్, పఠాన్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE : TIRUPATI

I.A.No. 398/2022

O.S.No. 95/2017

BETWEEN:-

T.Sankar (died) rep by his L.R's

T.Giriprasad and Others.

...Petitioners/Plaintiff

And

M.Krishnaiah (died) rep.by his L.R's.

M.Venkata Ramaiah and Others

...Respondents/Defendants

NOTICE OT RESPONDENT NO.3 AND 5

To,

R3: ఎమ్.వెంకటరామయ్య, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

R5: ఎమ్.మురళి, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

పై ఇరువురు నివాసము, డోర్‌నెం.1-130, పైడిపల్లి గ్రామము, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్ (మం), తిరుపతి జిల్లా.

పై దావాను వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావా సొత్తులను అగ్రిమెంటు తేది 29.05.2015 ప్రకారము రిజిస్టర్ చేయమని వేసుకున్న పై దావా విచారణలో ఉండగా, వాది గతించినందున వాది వారసులు అయిన మనువుదారులను వాదులుగా చేర్చుటకు ఆక్షేపణలు వున్న యడల తేది. 13.02.2023న పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

వాయిదా తేది: 13.2.2023

N.RAVI KUMAR, B.A.,B.L.,
B.SREERAMULU, B.A.,L.L.B.,
Advocates,
TIRUPATI. Cell:9959762439.

IN THE COURT OF THE MACT CUM II ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD.

O.P.NO.764 OF 2020

Between:

V.Anuradha & Another

... Petitioner

And

Pandiyan & Others

...Respondents

To

Thavamani S/o. Subramani,
Age: 52 Years, Occ: Lorry Owner,
R/o. 27-813, Janakarpalli, Chittor District
Andhra Pradesh-517001.

...R2

Whereas the above named Petitioners have filed the above I.P. against you and another for grant of compensation under the M.V Act. Please take notice that the above I.P. stands posted to 27/02/2023 for your appearance, you are required to appear before Hon'ble Court at 10.30 am on the above date either in person or through and advocate, failing which the matter will be decided Exparte.

//BY ORDER OF THE COURT//

C.SATHISH KUMAR REDDY
ADVOCATE,
Plot No.36/1 #3-125/36, Shanthinagar Colony, Uppal, Hyderabad-39
Mobile No:9440039530.

చిరుధాన్యాల సాగుతో ఆదాయం



ప్రజాశక్తి- పిచ్చాటూరు: ముడియూరు గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సాగు వినియోగంపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. గుంటూరు వ్యవసాయ కమిషనరేట్ నుంచి డీడీఏ వెంకటేశులు మాట్లాడుతూ ఈ సంవత్సరం సజ్జలు వేసుకున్న రైతులకు హెక్టార్‌కు విత్తన శుద్ధి, పురుగుమందులు సబ్సిడీలో ఇస్తున్నామని.. చిరుధాన్యాలు ఎక్కువ పండిస్తే గిట్టుబాటు ధర అధికంగా వస్తుందని.. ఒక ఎకరా వరి వేసుకునే నీటికి నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు పండించవచ్చని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాలు.. వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు తిరుపతి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాలకు 1970లో చాలా ప్రాముఖ్యత ఉందని..కొర్రలు , సాములు, వరి, రాగి, సజ్జలు, జొన్న సాగుతో రైతులు ఆదాయాన్ని పొందడమే కాకుండా ఆరోగ్యకర పంటలను అందించవచ్చని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యవేడు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు మే, జూన్‌లో సజ్జలు విరివిగా చల్లుకోవాలని.. ధాన్యాన్ని తామే కొనుగోలు చేస్తామని వివరించారు. చిరుధాన్యాలు తినడంతో బ్లడ్ షుగర్ తగ్గుతుందని.. ఫైబర్ ఎక్కువ ఉండటంతో గ్యాస్ట్రిక్ సమస్య ఉండదన్నారు. కార్యక్రమంలో ఏవో సంజీవరెడ్డి, సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీ రాఘవమ్మ, చెంగలరాయులు, బాబు, డీఆర్సీ రావు వేణుగోపాల్, సుధ, ఏవో శీను, రాస్ కేవీకే శాస్త్రవేత్త దివ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి గోపాల్‌రెడ్డి సేవలు



ప్రజాశక్తి-కోట: పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన నిజమైన ప్రజా సేవకులు స్వర్గీయ నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి అని ప్రముఖ న్యాయవాది గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం దివంగత నేత నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా కోట మండలంలోని కోట, కేశవరం గ్రామాల్లో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కోటలో నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి విగ్రహం వద్ద వందలాది మంది అభిమానులు, నల్లప కుటుంబ సభ్యులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నల్లపరెడ్డి జగదీష్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి లు కలిసి గోపాల్ రెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోట పట్టణంలోని బాలసదన్‌లో చదువుతున్న 92 మంది విద్యార్థినులకు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి దాతత్వంతో నూతన దుస్తులు అందించారు. కార్యక్రమంలో నల్లపరెడ్డి జగదీశ్ కుమార్ రెడ్డి, యర్రటపల్లి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఇండ్ల రమణమ్మ, ఉప సర్పంచ్ గాది భాస్కర్, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, వాకా విజయ్ భాస్కర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ మెరిగ మురళీ, శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షుడు అల్లం రమణయ్య, ఎంపీటీసీ షేక్ మొబీన్‌బాషా, పీపీ ఎఫ్ ఛైర్మన్ మీజూరు మల్లికార్జున రావు, తీగల సురేష్, సుబ్రహ్మణ్యంరెడ్డి, శ్రీరాం సుధాకర్, బాలసుబ్రహ్మణ్యం, పురిణి మురళీ తదితరులు పాల్గున్నారు.

CHANGE OF NAME

I, Darisa RG Moorthy Setty (Old Name) S/o D Krishna Moorthy Setty (Old Name) C/o 19-8-140/17, Hathiramji Colony, Near Radhanarayana Hospital, Tirupati, have changed my name as D.R.Gurumurthy (New Name) S/o D Krishna Murthy Setty (New Name) for all future purposes.

ఇటుక బట్టీలు తొలగించాలని ఫిర్యాదు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: కుటుంబాలకు సమీపంలోనే ఇటుక బట్టీలు ఇష్టానుసారంగా వెలుస్తున్నాయని.. బట్టీల నుంచి వెలువడే పొగతో గ్రామాల్లోని ప్రజలు అంతుచిక్కని రోగాల బారిన పడి సతమతమవుతున్నారని మంగళవారం తహశీల్దారు జరీనా బేగానికి జంగిలిపాలెం హరిజనవాడ వాసులు వినతిపత్రం అందించారు. తమ కాలనీకి పక్కన ఇటుక బట్టీలు ఉంటే నివాసాలు ఉండేందుకు ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దారు ఇటుకు బట్టీలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు జి.బాలక్రిష్ణ మరియు జి.కిషోర్ వారి తండ్రి చెంగల్‌రామనాయుడు, డి.నెం.8-9, మిట్టూరు గ్రామం, కాశిపెంట్ల పోస్ట్, చంద్రగిరి మండలం, వారి సూచనలు మేరకు తెలియ జేయడమేమనగా నా కక్షిదారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చంద్రగిరి శాఖ నందు రుణ విషయమై సంప్రదించినారు. కాగా దిగువ కనబరచిన స్థిరాస్తికి దఖలు పడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం. 1089/1986 తేది: 25.08.1986 దారపోయినది. కావున సదరు స్థిరాస్తిపై గానీ, రుణ మంజూరీ పై గానీ ఎవరికేనీ ఆక్షేపణ అభ్యంతరాలున్న యెడల అట్టివారు ప్రకటన తేది నుండి 7 రోజులలోగా తమ ఆక్షేపణ అభ్యంతరాల ను తగు సాక్షాధారములతో దిగువ కనబరచిన వారికి తెలుపగలరు. గడువు లోగా ఎలాంటి ఆక్షేపణలు రాని యెడల ఎవరికీ ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి తదుపరి రుణ మంజూరీ విషయం పరిశీలించ బడును. గడువు మీరిన పిమ్మట వచ్చు ఆక్షేపణ, అభ్యంతరాలు పరిశీలించబడవని గమనించగలరు

SCHEDULE:Tirupati Revenue District, Chandragiri Sub-District, Chandragiri mandal, Chandragiri Grampanchayat, No.63, Chandra giri village accounts, Circar, Dry S.No. 134 (Kothapeta southern side of Bhagavan Talkies, old Block No.5) Kotha peta Bharathi nagar, Ward No.10, Plot No.28, RCC ground and first floor molding house bearing D.No. 10-40, bounded on East - 33 feet wide road; West - Land in S.No. 133; North - Plot No.29 site; South- Plot No.27 site;

In between this East to West on North 57.2 feet or 17.374 mts; on South 58.8 feet or 18.288 mts; North to South on both sides 40 feet or 12.192 mts; admeasuring 2320 sq.feet or 257.77 sq.yards, In this RCC ground and first floored house built in a site measuring 1692 sq.feet, built around 12 years back with current service connection Nos.5424100005512 and 54241 00010300, assessment No. 1492.

ఎ.సుదర్శనబాబు అడ్వకేట్,
తిరుపతి, సెల్: **9849509162**

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE : TIRUPATI

I.A.No. 401/2022

O.S.No. 95/2017

BETWEEN:-

T.Sankar (died) rep by his L.R's

T.Giriprasad and Others.

...Petitioners/Plaintiff

And

M.Krishnaiah (died) rep.by his L.R's.

M.Venkata Ramaiah and Others

...Respondents/Defendants

NOTICE OT RESPONDENT NO.3 AND 5

To,

R3: ఎమ్.వెంకటరామయ్య, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

R5: ఎమ్.మురళి, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

పై ఇరువురు నివాసము, డోర్‌నెం.1-130, పైడిపల్లి గ్రామము, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్ (మం), తిరుపతి జిల్లా.

పై దావాను వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావా సొత్తులను అగ్రిమెంటు తేది 29.05.2015 ప్రకారము రిజిస్టర్ చేయమని వేసుకున్న పై దావా విచారణలో ఉండగా, వాది యొక్క వారసులు అయిన మనువుదారులను వాదులుగా చేర్చుటకు ఆలస్యమును మన్నించమని కోరి వేసుకున్న పై మనువులో మీకు ఎలాంటి ఆక్షేపణలు వున్న యడల తేది. 13.02.2023న పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

వాయిదా తేది: 13.2.2023

N.RAVI KUMAR, B.A.,B.L.,
B.SREERAMULU, B.A.,L.L.B.,
Advocates,
TIRUPATI. Cell:9959762439.

IN THE COURT OF THE HON'BLE V ADDL DISTRICT JUDGE : TIRUPATI

I.A.No. 399/2022

O.S.No. 95/2017

BETWEEN:-

T.Sankar (died) rep by his L.R's

T.Giriprasad and Others.

...Petitioners/Plaintiff

And

M.Krishnaiah (died) rep.by his L.R's.

M.Venkata Ramaiah and Others

...Respondents/Defendants

NOTICE OT RESPONDENT NO.3 AND 5

To,

R3: ఎమ్.వెంకటరామయ్య, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

R5: ఎమ్.మురళి, S/o లేట్ ఎమ్.క్రిష్ణయ్య.

పై ఇరువురు నివాసము, డోర్‌నెం.1-130, పైడిపల్లి గ్రామము, శానంబట్ల పోస్టు, తిరుపతి రూరల్(మం), తిరుపతి జిల్లా.

పై దావాను వాది ప్రతివాదిపై దాఖలు పరచి, దావా సొత్తులను అగ్రిమెంటు తేది 29.05.2015 ప్రకారము రిజిస్టర్ చేయమని వేసుకున్న పై దావా విచారణలో ఉండగా, సదరు వాది గతించినందున వాది యొక్క వారసులు అయిన మనువుదారులను వాదులుగా చేర్చుటకు సకాలములో మనువు దాఖలు పరచనందున సదరు దావా ఆబేట్‌మెంట్ ఉత్తర్వుల ను తిరిగి పరిశీలించమని వేసుకున్న పై మనువులోనూ ప్రతివాదులు అయిన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యడల తేది 13.02.2023న పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనంతట పై మనువు మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

వాయిదా తేది: 13.2.2023

N.RAVI KUMAR, B.A.,B.L.,
B.SREERAMULU, B.A.,L.L.B.,
Advocates,
TIRUPATI. Cell:9959762439.

రోడ్డు ప్రమాదంలో క్లీనర్ మృతి



ప్రజాశక్తి-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని కష్ణాపురం గ్రామ సమీపంలో జాతీయరహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ క్లీనర్ చిన్న పాండియన్(30) మృతి చెందగా డ్రైవర్ భాస్కర్ కు గాయాలయ్యాయి. నెల్లూరు నుంచి చేపలతో లారీతో చెన్నై కు వెళ్తుండగా కష్ణాపురం సమీపంలో ముందు వెళుతున్న ట్రాక్టర్‌ను అధికమించబోయి అదుపుతప్పి ట్రాక్టర్ ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాదంలో లారీ క్లీనర్ చిన్న పాండియన్ అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవర్ భాస్కర్‌కు గాయాలయ్యాయి. ఏఎస్ఐ శ్రీనివాసులురెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా పసల సురేష్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసీపీ ఒకటో వార్డు ఇన్‌ఛార్జి పసల సురేష్ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహం వీయంపల్లిలో మంగళవారం ఘనంగా జరిగాయి. భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తల నడుమ ఆయన కేక్ కోసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం పలువురు సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఫోన్లో సురేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. తన పుట్టినరోజును పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం ఆనందంగా ఉందని, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. వైసీపీ నాయకులు రామచంద్రయ్య, కమలాకర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర లభిస్తోందని.. తక్కువ ఖర్చుతో సాగు చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోదాషావలి అన్నారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్ల సరభి మహిళా రైతు ఉత్పత్తుల సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భాకరాపేట సురభి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకతి వ్యవసాయ రంగంలో ఐదంచెల విధానంలో మంచి ఫలితాలు సాదించవచ్చని, ఉపాది హామీ పథకం ద్వారా అందించే పథకాలతో ఒకే ఎకరంలో ఐదు రకాల పండ్ల చెట్లు పెంచి మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. మండల ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా రైతులు, రహంతుల్లా, హరిబాబు, నీరజ పాల్గొన్నారు.

పంట నమోదును పరిశీలించిన జేసీ



ప్రజాశక్తి.- యర్రావారిపాలెం: మండలంలో రబీ సీజన్లో రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించి పంట నమోదు చేసినట్లు జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం విలేకరులకు తెలిపారు. చెరుకువారిపల్లి, ఉదయ మాణిక్యం పంచాయతీలను జాయింట్ కలెక్టర్ సందర్శించి రైతులు పండించిన పంటలను నేరుగా పొలాలు దగ్గరికి వెళ్లి పరిశీలించి ప్రతి రైతు ఈ కేవైసీ చేసుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, సబ్సిడీలను రైతులు ఉపయోగించుకోవాలని అధిక దిగుబడులు ఇచ్చే పంటలు వేసుకొని రైతులు మరింత ఆర్థిక అభివద్ధి చెందాలన్నారు. ఏ డి ఏ మనోహర్ బాబు, తాసిల్దార్ దస్తగిరి, మండల వ్యవసాయ అధికారి ఖాదర్‌బాషా, హార్టికల్చర్ ఆఫీసర్ శివకుమారి, సర్వేయర్ సురేష్, సెక్రటరీలు మజ్హార్ భాష పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం



ప్రజాశక్తి - క్యాంపస్: చిత్తూరు జిల్లా మదనపల్లి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.కాశయను ఉద్యోగ విరమణ సందర్భంగా నవోదయ స్కూల్లో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ కాశయ నవోదయ విద్యాలయలో 31 సంవత్సరాలుగా తన సేవలను విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. నవోదయ స్కూల్లో టీచర్గా, ప్రిన్సిపాల్‌గా తన సేవలను సుదీర్ఘకాలం ఇవ్వడం పట్ల విద్యార్థులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారని వెల్లడించారు. పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

వస్తువుల కొనుగోలులో

ఐఎస్‌ఐ మార్కు తప్పనిసరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వస్తువులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు చూసి కొనుగోలు చేసుకోవాలని డిఎస్ఓ శంకరన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశం హాల్‌లో బిఐఎస్ జాయింట్ డైరెక్టర్లు సుజాత, రమాకాంత్‌లతో కలసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విజయవాడ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు చూసి కొనుగోలు చేసుకోవాలన్నారు. ఐఎస్ఐ వస్తువులు కొనుగోలు చేయడం వల్ల వినియోగదారునికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. బంగారు నగలు కొనుగోలు సమయంలో ప్రభుత్వం సూచించిన యాప్ ద్వారా హాల్‌మార్క్ పరిశీలించి కొనుగోలు చేసుకోవాలన్నారు. వస్తువుల కొనుగోలు విషయంలో పాటించాల్సిన నాణ్యతలు, జాగ్రత్తలు, లైసెన్స్‌లు లేకుండా విక్రయిస్తే అలాంటి వారికి విధించే జైలుశిక్ష, జరిమానాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉంటూ బిఐఎస్ వెబ్‌సైట్‌ను పరిశీలించి కొనుగోలు చేసుకోవాలన్నారు.

రబీ సాగు విస్తీర్ణం పెంచండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో రబీసాగు విస్తీర్ణంను పెంచేందుకు వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళికష్ణతో కలిపి ఎడిలు, సంబంధిత అధికారులతో సమావేశమై రబీ సాగు విస్తీర్ణం, చిరు ధాన్యాల సాగు, పొలంబడి ఇతర సంబంధిత అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీలో సాధారణ విస్తీర్ణం 29,026 హెక్టార్లు కాగా 14,626 హెక్టార్లు సాగులో ఉన్నవని, మిగిలిన సాగుకు అవకాశమున్న వ్యవసాయభూమిలో సాగును ప్రోత్సహించాలని తెలిపారు. పొలంబడి కార్యక్రమం ద్వారా శిక్షణ తీసుకొన్న రైతులు అవగాహన చేసుకున్న పద్ధతులను వారి పొలంలో అమలు చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని, పొలంబడి లాభాలను మరింతగా వారికి తెలియజేయాలన్నారు. చిరుధాన్యాల సాగుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని జిల్లా శిక్షణా కేంద్రం ద్వారా రైతులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా మిల్లెట్స్, వేరుశనగ, ఇతరపంటలకు సంబంధించి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 97 శాతం ఈ - క్రాప్ బుకింగ్‌తో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల పంపిణీ రైతుభరోసా కేంద్రాల ద్వారా జరుగుతున్నదని అన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతులు లాభసాటి వ్యవసాయం సాగుకు అవసరమైన అవగాహనను పెంపొందించడంలో భాగంగా వారికున్న అనుమానాలను శాస్త్రవేత్తల సహాయంతో నివత్తి చేసేలా కృషి చేయాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వ్యవసాయభూమిలో ఏ పంటసాగుకు అనుకూలమో రైతులకు తెలియజేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కలెక్టర్‌కు వివరిస్తూ రబీ పంటసాగుకు సంబంధించి 1,650 క్వింటాళ్ళ వేరుశనగ, 42క్వింటాళ్ళ మినుములు, 11 క్వింటాళ్ళ పెసలు విత్తనాలను, 15,763 మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ - 2023లో భాగంగా గుడిపల్లి, శాంతిపురం, కుప్పం మండలాల్లోని ఏడు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్‌కు వివరించారు.



రబీ సాగు విస్తీర్ణంపై వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

'అమర రాజా'ను పరిశీలించిన ఎమ్మెల్యే, ఆర్డీవో

ప్రజాశక్తి- యాదమరి: అమర రాజా గ్రోత్ కారిడార్ ఫ్యాక్టరీని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రేణుక మంగళవారం ఉదయం పరిశీలించారు. సోమవారం రాత్రి అమరరాజా ఫ్యాక్టరీలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ట్యూబులర్ బ్యాటరీస్ తయారు చేస్తున్న ప్లాంట్ పూర్తిగా కాలిపోవడంతో ప్లాంటును పరిశీలించారు. ఆర్డీవో రేణుక ఫ్యాక్టరీ అధికారులతో ప్రమాదం ఎలా జరిగింది, ప్రమాదానికి గల కారణాలు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఎవరికైనా ప్రమాదం చోటు చూసుకుందాం అని ఆరా తీశారు. ట్యూబులర్ ప్లాంటును పూర్తిగా పరిశీలించారు. అగ్నికి ఆహుతి అయిన ప్లాంట్‌లో ఎంత మేర ఆస్తినష్టం వాటిల్లింది వాటికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుని పరిశీలించారు. అలాగే అగ్నిమాపక శాఖ అధికారులు, ఫ్యాక్టరీ ఇన్‌ఛార్జిలతో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావత్తం కాకుండా భద్రతాప్రమాణాలు పాటించే విధంగా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. యాదమరి తహశీల్దార్ వై.చిట్టిబాబు, బంగారుపాళ్యం తహశీల్దార్ బెన్నురాజు, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.



అమర రాజా ఫ్యాక్టరీని పరిశీలించిన ఎమ్మెల్యే బాబు, ఆర్డీవో రేణుక

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు రూరల్‌లోని క్రిష్ణాపురం, ఏటిగడ్డ గ్రామ సమీపంలోని పంటపొలాలపై సోమవారం రాత్రి 10గంటల నుంచి తెల్లవారుజామున వరకూ ఓ ఒంటరి ఏనుగు అడవి ఆనుకొని ఉన్న క్రిష్ణాపురం గ్రామానికి చెందిన నాగేష్ అనే రైతుకు చెందిన అరటి చెట్లను, సభాపతి అనే రైతుకు చెందిన పశుగ్రాసం, కొబ్బరి చెట్లను, సాంబ్రాజ్ అనే రైతుకు చెందిన మూడు కొబ్బరిచెట్లు, పశుగ్రాసం, ఏటిగడ్డ గ్రామానికి చెందిన పుష్పరాజ్ అనే రైతుకు చెందిన పొలానికి వేసుకున్న సోలార్ ఫెన్సింగ్ ధ్వంసం చేసింది. పొలంలోని మామిడి చెట్లను, టేకు చెట్లను విరిచేసి తెల్లవారుజామున ఏటిగడ్డ గ్రామానికి చెందిన మరికొంత మంది రైతులకు చెందిన పశుగ్రాసం ధ్వంసం చేసి ఉదయం పక్కనున్న అడవిలోనికి వెళ్ళిపోయిందని స్థానికులు తెలిపారు. ఈ ఒంటరి ఏనుగు రాత్రికి తిరిగి ఏటిగడ్డ, క్రిష్ణాపురం గ్రామాల్లో తప్పకుండా రావచ్చునని రైతులకు అటవీశాఖ అధికారులు రైతులకు హెచ్చరించారు. తరువాత ఈరోజు అటవీశాఖ బీటి ఆఫీసర్లు భారతీ, షణ్ముగం వచ్చి పంటనష్టాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తామని రైతులకు తెలియజేశారు. ఈ ప్రాంతంలో గత నెలరోజులుగా ఏనుగుల బెడదలు లేదని ఇప్పుడు మళ్ళీ ఈప్రాంత రైతులకు రాత్రిళ్లు కంటిమీద కునుకు లేకుండా నిద్రలేని రాత్రులు గడుపుతూ పొలాలవద్ద పడిగాపులు కాయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాంతాల్లో సోలార్ కంచెను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

నవరత్నాల ద్వారా

అర్హులకు చేయూత

డిప్యూటీ సీఎం నారాయణస్వామి



వృద్ధురాలితో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గంగాధరనెల్లూరు మండలం పెద్దకాల పంచాయతీ ఎల్లమ్మ రాజుపల్లి, కనికలమ్మ కాలనీ, మిట్ట దళితవాడ, బట్టుకండిగా పెద్దకాలువ గ్రామాల్లో డిప్యూటీ సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటి వద్ద అర్హులు, అనర్హులతో మాట్లాడి వారి వద్ద వివరాలు తెలుసుకున్నారు. ఎల్లమ్మరాజుపల్లిలో కొంతమంది యువకులు మాట్లాడుతూ బస్టాప్ వద్ద నుండి గ్రామాల వరకు రోడ్డు అధ్వానంగా మారిందని, ఎన్నిసార్లు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని డిప్యూటీ సీఎంతో వాదనకు దిగారు. దీంతో వారు 40 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేయిస్తానని, పంచాయతీ అధికారులను ప్రణాళికలను తయారుచేసి నివేదికలు పంపించాలని ఆదేశించారు. నిధులు మంజూరు చేయించనున్నట్లు ఆ యువకులకు హామీ ఇచ్చారు. ఎంపీపీ అనిత, పెద్దకాలువ సర్పంచ్ ఏకాంబరం, ఎంపీడీవో శ్రీదేవి తహశీల్దార్ ఇన్బనాదన్, పంచాయతీ డీఈ దయాకర్ రెడ్డి, ఏఈలు రాజా, శ్రీధర్, గాయత్రి, సుగుణాకర్ రావు, ఐకెపి ఎపిఎం చిరంజీవి, ఉపాధి హామీ ఎపిఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ బిందు మాలతీ, ఈవోపీఆర్‌డీ శివయ్య, గుణారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, పెద్దారెడ్డి, హేమశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బ్రహ్మతేజ, మోసెస్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలే విద్యార్థుల లక్ష్యం

ప్రజాశక్తి- వికోట: విద్యార్థులు ఉన్నత శిఖరాలే లక్ష్యంగా అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ పిలుపునిచ్చారు. వీకోట బాలల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి వారు విచ్చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అధిక ప్రాధాన్యతనిస్తోందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూర దృష్టితో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారని అన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయి నుండి వైజ్ఞానిక ప్రదర్శనలకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. మొత్తం జిల్లావ్యాప్తంగా 156 ప్రదర్శనలో పాల్గొనగా వీరిలో పదిమందిని ఉత్తమంగా ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపీపీ యువరాజ్, రాష్ట్ర వైసిపి కార్యదర్శి పిఎన్ నాగరాజు, వైస్ ఎంపీపీ తమీం ఖాన్, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, వీకోట సింగిల్ విండో అధ్యక్షులు దవనం భక్త ముదరం పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎమ్మెల్యే

రైల్వే కానిస్టేబుల్ సతీష్‌కు ప్రశంసాపత్రం



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి రైల్వే స్టేషన్ రైల్వే భద్రతా దళంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.సతీష్ 2021 వ సంవత్సరంలో తన ప్రాణాలను తెగించి ప్రమాదవశాత్తు కదులుతున్న రైలు నుండి రైలు కిందకు జారి పడుతున్న ఒక మహిళను ఎంతో నైపుణ్యంతో కాపాడాడు. అతని తక్షణ ప్రతిస్పందనను గుర్తించిన ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ రాజారామ్, రైల్వే భద్రత దళం సౌత్ సెంట్రల్ రైల్వే వారు ఈనెల 27న సికింద్రాబాద్‌లో జరిగిన సురక్షా సమ్మేళనంలో సతీష్‌కు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. రాజారాం మాట్లాడుతూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ, ప్రయాణికుల యొక్క భద్రత కొరకు కష్ట చేయు ప్రతి ఒక్కరికీ తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

హెచ్ఐవి పిల్లలకు

న్యూట్రిషన్ ఫుడ్ వితరణ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: అభం శుభం తెలియని వయస్సులో ఎయిడ్స్ వ్యాధి భారిన పడిన పిల్లలపట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి ఉండాలని తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మునికృష్ణ నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక రుయా హాస్పిటల్ నందు హెచ్ఐవి పిల్లలకు పోషక విలువలు కలిగిన న్యూట్రిషన్ ఫుడ్, ఫుడ్ గ్రెన్స్‌ను అందజేశారు. దాదాపు 15 వేల రూపాయల విలువ చేసే పోషక ఆహార వస్తువులను క్లబ్ తరపున ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ పల్మనాలజీ హెచ్ ఓ డి .డాక్టర్ సుబ్బారావు, మెడికల్ ఆఫీసర్ ఆనందరావు. లయన్స్ క్లబ్ కార్యదర్శి చిత్రా మోహన్, ట్రెజరర్ ముబారక్ భాషా, డిస్ట్రిక్ క్యాబినెట్ అదనపు కార్యదర్శి �s.రాజేంద్రప్రసాద్, సభ్యులు ,లోకేష్ బాబు, నరేష్ ,మురళి తదితరులు పాల్గొన్నారు.

వీధి బాలలు లేని సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వీధి బాలలు లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం కట్టాలని న్యాయవాది రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో వీధి బాలల నిర్మూలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వీధి బాలురపై పర్యవేక్షణ కొరవడడంతో వారు చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని చెప్పారు. ఫలితంగా వారు సమాజ వ్యతిరేకులుగా తయారవుతున్నారని నేరాలకు పాల్పడుతున్నారని వాపోయారు. వారిని ఆదిలోనే గుర్తించి సమాజ హితం కోరే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. న్యాయవాది గరికపాటి రమేష్, ఆర్టీసీ డిపో మేనేజర్ రాజు వర్ధన్, లేబర్ ఆఫీసర్ రంగనాథ్ , పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రాజెక్టులకు వైసిపి గండి

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్



బైరెడ్డిపల్లి చెక్‌పోస్ట్ కూడలిలో గజమాల వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి: టిడిపి అభివృద్ధికి వైసిపి అడ్డంకులు సృష్టిస్తోందని, ఎక్కడా టిడిపి హయాంలో తీసుకొచ్చిన ప్రాజెక్టులను పూర్తి చేయలేదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. ఐదో రోజు నారా లోకేష్ బైరెడ్డిపల్లి మండలంలోనికి ప్రవేశించారు. మహిళలు హారతులు పట్టారు. టిడిపి హయాంలో వేసిన రోడ్లు గుంతలమయంగా మారాయని, మంత్రి అమరనాథ్‌రెడ్డి పోరాడి రిజర్వాయర్ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తే ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. టిడిపి హయాంలో శాంక్షన్ అయిన రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయలేదన్నారు. మార్గమధ్యంలో ఎంబిఎ చేసి సపోటాలు అమ్ముతున్న వ్యక్తిని మాట్లాడించానని, వైసిపి హయాంలో ఉద్యోగాలే లేవన్నారు. రాయల్ మహల్‌లో మంత్రి అమరనాథ్‌రెడ్డితో కలిసి బీసీ కులస్తులతో సమావేశమయ్యారు. కులవృత్తులు చేసుకునేవారికి ఎలాంటి ప్రోత్సాహమూ లేదన్నారు. ఫెడరేషన్, కార్పొరేషన్ ద్వారా బీసీలను టిడిపి ఆదుకుందన్నారు. 56 కార్పొరేషన్లు ఉన్నా, కనీసం వారు కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని, ఒక్కరికైనా లోన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. జగన్ ప్యాలెస్ లోపల 'రెడ్లు' ఉండే, బయట 'బీసీ'లు ఉన్నారన్నారు. 12యూనివర్సిటీలు ఉంటే 10 యూనివర్సిటీల్లో జగన్ సొంత సామాజికవర్గం వారే ఉన్నారన్నారు. 45 ఏళ్లు దాటిన బీసీ మహిళకు పెన్షన్ ఇస్తామని చెప్పి హామీ నెరవేర్చలేదన్నారు. బీసీల నిధులు పక్కదారి పట్టించారన్నారు. వి.కోటకు డిగ్రీ కళాశాల తీసుకొస్తే ఆభూమిని ప్రభుత్వం వేరే అవసరాలకు వాడుకుందన్నారు. ముస్లీం మహిళలకు రెసిడెన్షియల్ కళాశాల కేటాయిస్తే అదికూడా వైసిపి ప్రభుత్వం ఆపేసిందన్నారు.

'యువగళం' పాదయాత్రలో చక్రాల ఉష

శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో 5వ రోజైన మంగళవారం తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష పాల్గొన్నారు. ప్రస్తుతం నారా లోకేష్ పాదయాత్ర పలమనేరు నియోజకవర్గంలో జరుగుతున్న సంగతి తెలిసిందే. పాదయాత్రలో పాల్గొన్న చక్రాల ఉష మాట్లాడుతూ 'యువగళం' కు యువత నుండి మహిళల నుండి ప్రజల నుంచి, విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రత్యేకంగా ఈ పాదయాత్రలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటోందన్నారు. మహిళలు కర్పూర హారతులు పడుతున్నారనీ, వారి సమస్యలు లోకేష్ తో చెప్పుకుంటూ ఆవేదన తెలుపుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళల సమస్యలు పరిష్కరిస్తామంటూ లోకేష్ హామీ ఇస్తారనీ, పాదయాత్రలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.



నారా లోకేష్‌తో చక్రాల ఉష

'మీ భూమి...మా హామీ' మహాయజ్ఞం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వంద సంవత్సరాల తరువాత పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తుల సర్వే చేయించాలని వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్ష పథకం అమలు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మహా యజ్ఞం మీ భూమి మా హామీ అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. మీ భూమి మా హామి భూ రక్షా పథకం పై మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో తిరుపతి నగరపాలక సంస్థ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరికిష్ణ, డిప్యూటీ మేయర్ లు భూమన అభినయ రెడ్డి, ముద్ర నారాయణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ వారి హయాంలో భూమికి సంబంధించిన సర్వేలు జరిగి ఉంటే వాటినే ప్రాతిపదికగా ఇప్పటివరకు ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వాలు రెవెన్యూ రికార్డులు అన్నీ దానిపైనే ఆధారం చేసుకుని నడవడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నూరేళ్ల తరువాత మళ్లీ రాష్ట్రంలో ఉన్నటువంటి భూమి అంతటిని రీసర్వే చేయించి ఎక్కడ ఏ చిన్న లొసుగులు లేకుండా ఎవరెవరికి వారి సొంత ఆస్తులు ఎంత ఉన్నాయో, ప్రభుత్వ భూమి ఏదైతే ఉన్నదో, అనేక రకాలుగా ఉన్నటువంటి భూములన్నిటిని సర్వే చేపట్టారన్నారు. అదనపు కమిషనర్ సునీత పాల్గొన్నారు.

వృద్ధాశ్రమాన్ని దర్శించిన పిఈఎస్ విద్యార్థులు



ప్రజాశక్తి- యాదమరి: మండల పరిధిలోని పిఈఎస్ పబ్లిక్ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు సోమవారం చిత్తూరులోని లక్ష్మీనగర్ కాలనీలో ఉండే వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులతో విద్యార్థులు కొంతసేపు ముచ్చటించి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారిశక్తి కొద్ది ఆశ్రమ నిర్వహణకు కావలసిన నిత్యావసర వస్తువులు, నీటి సరఫరా కోసం పైపులు ఇతరత్రా ఇవ్వడం జరిగింది. కానీ ఇవన్నీ కల్పిస్తున్నప్పటికీ అయినవాళ్ల మధ్య ఉండే ప్రేమ, అనురాగం, ఆప్యాయత కోల్పోవడం అనేది చాలా బాధాకరమైన సంగతి. విద్యార్థులు కొంత సమయం వరకు వారితో గడిపిన అనంతరం ఆశ్రమంలోని వృద్ధులందరూ విద్యార్థుల్లో వారి మనవడిని, మనమరాలిని చూసుకొన్నంతగా చాలా సంతోషించారు.

ద్విచక్రవాహనాలు పంపిణీ



ప్రజాశక్తి-యాదమరి: విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్.బాబు పేర్కొన్నారు. మంగళవారం పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం నందు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన వినతుల మేరకు వికలాంగులకు ఒక్కొక్కరికి రూ.1,20,000లు విలువచేసే 5 ద్విచక్ర వాహనాలను ఐదుగురికి రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీరికి ఎమ్మెల్యే ఎంఎస్ బాబు చేతులు మీదుగా ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపేట వేస్తోందన్నారు. రాజకీయంగా ఉద్యోగం పొందాలంటే.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గరికి వచ్చి ఎమ్మెల్యే సీటు తీసుకోవాలని సూచించారు. చంద్రబాబు నాయుడు ఎక్కడైతే సభలు సమావేశాలు నిర్వహిస్తారో అక్కడ మరణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, జిల్లా సేవాదళ్ కన్వీనర్ కిషోర్ కుమార్ రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ హరీష్ రెడ్డి, బంగారుపాళ్యం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమార్ యువ నాయకులు మహేంద్ర, మంజూనాథ్, వికలాంగుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే ఇంటింటికీ సంక్షేమం



ప్రజాశక్తి-కేవీబీపురం: వైసీపీ ప్రభుత్వంలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. కోటమంగాపురంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోనూ అభివద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని.. పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతలకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తున్నామని.. ఆరోగ్యశ్రీతో ప్రజలకు మేలైన వైద్యం కోసం17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి, నందకుమార్, సర్పంచ్ తిరుపాల్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలను ఆదుకున్నది టీడీపీనే..!



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కులవత్తిదారులు వారి కులవత్తులకు సంబంధించిన ఉపకరణాలను అందించి గత టిడిపి ప్రభుత్వం ఆదరణ పేరుతో ఆదుకుంటే, నేడు అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదరణ పథకాన్ని పక్కనపెట్టి బీసీలను అన్యాయం చేసిందని తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికులుగా కులవత్తులు చేసుకుంటున్నా నాయి బ్రాహ్మణులు, రజకులకు 35 ఏళ్ల ముందు నందమూరి తారక రామారావు ఫెడరేషన్ లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నేడు బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా ఏ బీసీ కులవత్తుల వారికి న్యాయం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. జగనన్న చేదోడుతో బీసీలకు న్యాయం జరగలేదని, కులవత్తులు చేసుకునే వారు స్ట్రీట్ వెండర్స్ సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పడం ఏంటో మాకు అర్థం కాలేదన్నారు. కులవత్తుల వారికి, వీధులలో వ్యాపారం చేసుకునే వారికి తేడా తెలియకుండా నియమ నిబంధనలను ఎలా ఏర్పాటు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. నేడు పెరిగిన ధరలతో చేదోడు ద్వారా వచ్చే పదివేలతో కులవత్తిదారులు ఏ విధంగా బతకాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో జగన్నాథం, అశోక్, విశ్వనాథం, శ్రీరాములు పాల్గొన్నారు.

అన్నమాచార్య కళాశాలలో విజ్ఞాన ప్రదర్శన



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు హెచ్ అండ్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో (సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్పో) విజ్ఞాన ప్రదర్శనను మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లోని స్వీయ తెలివితేటలు.. నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.నాధమునిరెడ్డి తెలిపారు. విజ్ఞాన ప్రదర్శనలో మొదటి విజేత స్థానంలో సీఐసీ గ్రూపు సునీల్, రెండో స్థానంలో సీఎస్‌సీ గ్రూపు సుమంత్, మూడో స్థానంలో మోహనకష్ణ గ్రూపు విజయం సాధించాయని న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. విజేతలకు నేషనల్ సైన్స్ డే రోజున ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి, సీనియర్ ఫ్యాకల్టీ పి.లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

టిటిడి ఉద్యోగి మృతిపై విచారణ జరపాలి

తిరుపతి టౌన్ :

తిరుమలలో మంగళవారం టీటీడీ గార్డెన్ ఉద్యోగి కే .వెంకటేశులు మామిడి ఆకులు కోస్తూ చెట్టుపై నుండి కింద పడి చనిపోవడం బాధాకరమని, అతని మతికి సిఐటియు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. డ్యూటీకి సంబంధంలేని పనులు చేయించడం వల్లనే చనిపోయాడని, కే వెంకటేశులు మతికి కారకులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నేత టి సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గార్డెన్ ఉద్యోగులను గార్డెన్ పనులు చేయించాలి తప్ప, సంబంధం లేని ఇతర పనులు చేయించడం వలనే ఈ సంఘటన జరిగిందన్నారు. వయసు మీరుతున్న ఉద్యోగులను ఇలాంటి పనులకు ఎలా ఉపయోగిస్తారు అని ప్రశ్నించారు. గతంలో రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తిరుమల వచ్చినప్పుడు శ్రీనివాసులు అనే ఉద్యోగి చెట్టు పైనుండి జారిపడి చనిపోయిన సంఘటనను గుర్తు చేశారు. ఏం శివరామప్ప అనే గార్డెన్ ఉద్యోగి ఎటువంటి రక్షణ పరికరాలు లేకుండా పని చేయించడం వల్ల ఇదే తరహాలో చనిపోయాడని తెలిపారు. సంబంధం లేని పనులు చేయించడం వల్ల తిరుమలలో ఇప్పటికి నలుగురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కే వెంకటేశులు చావుకు కారణమైనటువంటి సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా టీటీడీ తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కే. వెంకటేశులు కుటుంబాన్ని టీటీడీ అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

ఆట వస్తువుల పంపిణీ



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవరణలోని భవిత పాఠశాలలో విద్యనుభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం ఎంఈవో భువనేశ్వరి ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆట వస్తువులు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో భవిత పాఠశాల సిబ్బంది జనార్దన్, మజ్ను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సురక్షిత నీరు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతి కుటుంబానికి సురక్షిత మంచి నీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని, ఆ లక్ష్యం వైపుగా ప్రగతి సంస్థ ముందడుగు వేస్తోందని డైరెక్టర్ కేవీ రమణ తెలిపారు. ఏర్పేడు మండలం కుక్కలగుంట గ్రామ పంచాయతీ కేంద్రంలో మంగళవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సామాజిక, వనరుల గుర్తింపుపై చిత్రాలు వేసి కార్యాచరణ ప్రణాళిక తయారు చేశారు. కార్యక్రమంలో వైసీపీ ఏర్పేడు మండల ఇన్‌ఛార్జి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ కష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సచివాలయ, ప్రగతి సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: పాలిచర్ల సచివాలయంలో



ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్, ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిమ్మ, పాడి రైతులకి కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణి చేశారు. ఐసీఐసీఐ ఫౌండేషన్ జిల్లా అభివద్ధి అధికారి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాటంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, గ్రామ డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్, ప్రోగ్రామ్ అధికారులు ఐశ్వర్య, అనిషా, అప్టోమెట్రిస్ట్ కళారంజని, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు మస్తానమ్మ, మస్తానయ్య, గోపాల్, రైతులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు ఘన సత్కారం



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: తహశీల్దారు చంద్రశేఖరనాయుడుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి రావడంతో మంగళవారం వైసీపీ కన్వీనర్ ఆరని రెడ్డి, ఆయన సోదరుడు సుధాకర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఎస్సై మంజునాథరెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం, వెంకటసుబ్బయ్య ఎంపీడీవో త్రివిక్రమరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత విద్య సద్వినియోగం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఉచిత విద్యను సద్వినియోగం



చేసుకోవాలని సీనియర్ న్యాయవాది మురుగేషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాలల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు రాఘవేంద్ర ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ న్యాయవాది మురరేషన్‌రెడ్డి మాట్లాడారు. నిరక్షరాస్యత లేని సమాజాన్ని చూడాలని.. పిల్లలను బడికి పంపాలని.. ఉచిన విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కె.హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఈవో ఇందిరా దేవి , ఏఈ పవన్ కుమార్,సర్పంచులు పాల్గొన్నారు.

సీఆర్ఎస్‌లో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- రేణిగుంట:



క్యారేజ్ రిపేర్ షాప్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం ఫిబ్రవరి 2వ తేదీన జరుగనున్న ఎన్నికలకు ప్రచారం చేపట్టారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, అభ్యర్థులు వర్క్ షాప్‌లో యూనియన్ బలపరిచిన అభ్యర్థి హేంద్రిపాల్, అతని కార్యవర్గ సభ్యులు జండా గుర్తును తెలియజేస్తూ కరపత్రాలను కార్మికులకు అందించారు. ప్రచార కార్యక్రమంలో సెక్రటరీ అభ్యర్థి హేన్డ్రిపాల్, జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, ట్రెజరర్ మునికుమార్, కమిటీ మెంబర్లుగా హరీష్, గాండీవం మాల్యాద్రి, మార్టిన్, లూథర్, సుధాకర్, జిందా బాషా మజ్దూర్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీబాబుకు బొల్లినేని పరామర్శ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమానుపురం గ్రామంలో నివాసం ఉంటున్న ఢిల్లీబాబు అనారోగ్య కారణంతో పక్షవాతానికి గురయ్యారు. రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండమని భరోసా కల్పించారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు.

సర్వీస్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూనిఫామ్డ్ సర్వీసెస్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.శార సరోజినీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నెలల కాల పరిమితితో కూడిన పీజీ డిప్లొమా ఫర్ ఎంట్రీ ఇంటు యూనిఫార్మేడ్ సర్వీసెస్ (సబ్ ఇన్స్పెక్టర్), డిప్లొమా ఫర్ ఎంట్రీ ఇంటు యూనిఫార్మేడ్ సర్వీసెస్ (కానిస్టేబుల్ క్యాడర్), డిప్లొమా ఫర్ ఎంట్రీ ఇంటూ డిఫెన్స్ సర్వీసెస్ (మిలిటరీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. మొదటి కోర్సుకు డిగ్రీ, రెండవ కోర్సుకు ఇంటర్మీడియట్, మూడవ కోర్సుకు ఎస్ఎస్సి అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ ఇస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8520969949, 9000360743 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఊటీపూడిలో పౌరహక్కుల దినం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని ఊటీపూడి గ్రామం గిరిజన కాలనీలో మంగళవారం మండల డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందులో పౌర హక్కుల గురించి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వీఆర్వో రవీంద్ర నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు మద్దతు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నారా లోకేష్ చేపట్టిన



యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తోందని, ప్రజల కష్టాలు, సమస్యలు వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతోందని నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ తెలిపారు. వైసీపీ పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీలతో కుటుంబం ఆర్థిక భారం మోయలేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన చెందుతున్నారన్నారు. యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి



ప్రజాశక్తి- పాలసముద్రం: యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భీమనేని చిట్టిబాబు, నియోజకవర్గ పరిశీలకులు సురేంద్ర, మబ్బు దేవనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పాలసముద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు సి.రాజేంద్రన్, ప్రధాన కార్యధర్శి ఎం.శేఖర్ రాజు, చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు, నరసింహపురం ఎంపీటీసీ జగన్నాధం రాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు శాంబశివన్, మండల పార్టి కోశాధికారి విజయకుమర్, మండల యువత అధ్యక్షులు సోమశేఖర్, మండల యువత ప్రధాన కార్యధ్యర్శి అవినాష్, మండల రైతు అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంట్ బి.సి.సెల్ కార్యధర్శి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో విశాలాక్షి



ప్రజాశక్తి-పలమనేరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్ర లో బీసీ విభాగం లోని గాండ్ల తెలికుల సాధికార సంస్థ కన్వీనర్ విశాలాక్షి మంగళవారం పాల్గొని సంఘీభావం తెలిపారు. పాదయాత్ర ఐదవ రోజు దేవదొడ్డి నుంచి బైరెడ్డిపల్లి మండల కేంద్రం వరకు లోకేష్ పాదయాత్ర లో విశాలాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ కులాలను ఆదుకొన్నది తెలుగుదేశం పార్టీనేనన్నారు. బీసీ లంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలేనని తెలిపారు. బీసీ కులాలకు పని ముట్లు, రుణాలు, రాయితీలు అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీనే అన్నారు. పాదయాత్రలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, బైరెడ్డిపల్లె మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్, వి. కోట మండల అధ్యక్షులు రంగనాద్, వి.కోట మాజీ జెడ్పిటీసి, గాండ్ల సంఘం నాయకులు చౌడప్ప తదితరులు వున్నారు.

ఆరోగ్యశ్రీ పేదలకు వరం



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఆరోగ్యశ్రీ పేదలకు ఓ వరమని జిల్లా అదనపు వైద్యాధికారి హరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పాత పోస్టాఫీస్ వీధిలోని మహమ్మద్ తిరుపతి బర్డ్స్ ఆసుపత్రిలో వెన్నెముక ఆపరేషన్ కోసం ఆసుపత్రిలో చేరాడు. అతనికి ఆరోగ్యశ్రీలో లబ్ధిపొందాడు. మంగళవారం జిల్లా అదనపు వైద్యాధికారి హరినాథ్ రెడ్డి , తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు లోహిత్, చంగల్రాయలు వారి ఇంటికి వెళ్లి ఆసుపత్రిలో జరిగిన వైద్య విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం ఉచితంగా ల్యాబ్ పరీక్షలు, భోజనం రవాణా సౌకర్యం, మందులు కలిపి రూ.87,226 బిల్లును ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. సీహెచ్‌వో బృహస్పతి, సిబ్బంది హరికృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి



ప్రజాశక్తి-వి.కోట: విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడంలో వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు ఎస్ఎస్ఏ పీవో వెంకటరమణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండల స్థాయిల్లో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలు ఎంపికైన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నామన్నారు. సైన్స్ కు సంబంధించిన అనేక నూతన విషయాలను పరిశోధనల ద్వారా ఆవిష్కరించేందుకు విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల మక్కువయ పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని.. నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం ఆధునిక సాంకేతిక రంగాల్లో అద్భుత ఫలితాలు సాధిస్తోందని.. దానికి కారకులైన ప్రముఖ శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగురునాథ్, పి ఏ సి ఎస్ దవనం భక్త, ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు స్వామి కన్నన్, ఇలియాజ్ తోపాటు జిల్లా నలుమూల నుంచి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్ద పీట



ప్రజాశక్తి-కార్వేటినగరం: పేద ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో టీబీ రోగులకు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు, ఎంపీపీ లత ఆధ్వర్యంలో పౌష్టికాహారంతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రోగులు డాక్టర్లను దేవుళ్లుగా, నర్సులను దేవతలుగా భావిస్తారని.. అలాంటి వత్తిలో కొనసాగుతున్న వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించగలరని ఆశిస్తున్నారన్నారు. ప్రజల ముంగిటకే వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివద్ధి పనిని వక్రీకరిస్తూ తప్పుదారి పట్టించేందుకు చంద్రబాబు కొన్ని మీడియాలు ప్రయత్నిస్తోందని విమర్శించారు. టీబీ రోగులకు పౌష్టికాహారం అందించడానికి సీఎం దష్టికి తీసుకెళ్లి ప్రభుత్వమే అందించే విధంగా చూస్తానని. దాతల నుంచి నిధుల సేకరణ వద్దని అన్నారు. టీబీ రోగులను దత్తకు తీసుకుని నా వంతు సహాయాన్ని అందించడానికి నేను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. శ్రీరంగరాజపురం మండలం పుల్లూరుకు వంద సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దష్టికి తీసుకెళ్లి రోడ్డు వేయించామని.. అయినా అభివద్ధి చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు విమర్శలు గుప్పించారని.. అలాంటి రాక్షస మనస్తత్వం కలిగిన వారు టీడీపీ నాయకులని విమర్శించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ జిల్లా లో 1562 మంది టీబీ రోగులు ఉన్నారని, పోషకాహార లోపం వల్లే టీబీ రోగం వ్యాప్తిం చెందుతుందని, ప్రతి ఒక్కరూ మంచి పోషకాకారంతో కూడుకున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పట్టణ అధ్యక్షుడు శివప్రకాష్ మొదలియార్, శేషాద్రి. వైద్యాధికారులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

అరసనపల్లిలో గడప గడపకు వెంకటగౌడ



ప్రజాశక్తి-గంగవరం: కలగటూరు పంచాయతీ అరసనపల్లి గ్రామంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు వెంకట గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి గతంలో ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తన దష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. భవిష్యత్తులో తనను ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన అవసరం



ప్రజాశక్తి- కార్వేటినగరం: గ్యాస్ వినియోగంపై ప్రజలకు అవగాహన ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. మంగళవారం కామర్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ జే,బాబు ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇళ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగంపై అవగాహన కల్పించడానికి స్థానిక సత్యసాయి ఇండేన్ గ్యాస్ సంస్థ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రమాదం జరగనీయకుండా గ్యాస్ సిలిండర్ను వినియోగించే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ బందం తులసీరామ్, ధనంజయులు, బాబు, గజేంద్ర, భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



ప్రజాశక్తి-యాదమరి: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతోందని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొట్టాలం, పంచాయతీలోని గ్రామాల్లో పర్యటించారు. ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కండ్రిగ గ్రామానికి దారి సౌకర్యం కల్పించాలని గ్రామంలోని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మీ ధనంజయ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్ , ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి రవీంద్ర, మాజీ జెడ్పిటిసి కోనాపల్లి మనోహర్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి , సర్పంచులు నదియా సురేష్,, జెకె రవి, సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ చిట్టిబాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, ఏఈలు గుర్రప్ప,జయ చంద్రారెడ్డి, నవీన్, అన్ని శాఖలమండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన వేలంతో ఆదాయం

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ద్విచక్ర వాహన వేలంలో రూ.14 వేలు ఆదాయం వచ్చినట్టు ఎక్సైజ్ డైరెక్టర్ ఆయేషా బేగం తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో అక్రమ మద్యం తరలించిన నాలుగు ద్విచక్ర వాహనాలను సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేలం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ డైరెక్టర్ ఆయేషా బేగం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వాటిపై కేసు నమోదు చేశారని.. కేసులు పరిష్కారం కాగా వాహనాలను కోర్టు అనుమతితో వేలం నిర్వహించామమని తెలిపారు.

టేలర్ హై స్కూల్ భూములను కాపాడండి



ప్రజాశక్తి- కుప్పం: కుప్పంలోని టేలర్ హైస్కూల్ భూములను పరిరక్షించాలని, ఆక్రమణకు గురి కాకుండా చూడాలని టేలర్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు మంగళవారం కుప్పం మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో ఎమ్మెల్సీ భరత్ కు, మున్సిపల్ ఛైర్మన్ సుధీర్, కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల గౌరవ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్.సురేష్‌బాబు మాట్లాడుతూ కుప్పంలో ఉన్న టేలర్ స్కూల్‌కి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నం జరుగుతుందన్నారు. ఈ స్కూల్లో పేద విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలో విద్య నేర్పించే వారన్నారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని బేవనపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 108/5 లో గల 5.45 ఎకరాల స్థలాన్ని అప్పట్లో కొనుగోలు చేశారన్నారు. దీని ఆధారంగా ఈ సంవత్సరం వరకు దళిత విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ లేఅవుట్లను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి, హఫీజ్, సుదర్శన్, నాగార్జున, మునాఫ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు లలిత జ్యువెలరీ 46 షోరూం ప్రారంభం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గత 38 సంవత్సరాలుగా దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకొని బంగారం, వజ్రాభరణాలు తయారీ ధరలకే అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న లలిత జ్యువెలరీ 46వ బ్రాంచ్ జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని చామంతిపురం వేలూరు రోడ్డులో బుధవారం ప్రారంభం కానుంది. లలిత జ్యువెలరీ షోరూంను మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, ఆర్కే రోజా, ఎంపీ రెడ్డప్పలతోపాటు జిల్లాలోని ప్రజాప్రతినిధులు ప్రారంభించనున్నారు. లలిత జ్యువెలరీలో వినియోగదారులకు ప్రయోజనాలు కల్పించేలా అనేక స్కీములను అమలు చేస్తున్నట్లు లలిత జ్యువెలరీ యాజమాన్యం తెలిపింది. చిత్తూరు, పరిసర ప్రాంతాల్లోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని లలిత జ్యువెలరీ యాజమాన్యం పేర్కొంది.

వీఆర్వోపై సస్పెన్షన్ వేటు

కలెక్టర్ సుడిగాలి పర్యటన



ఫిర్యాదుదారుడు పత్రాలు చూస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-ఓజిలి: మండలంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు విఆర్‌ఒ శ్రీనివాసులు భూముల విషయంలో లంచం తీసుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, కొన్ని పత్రాలతో సహా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో తక్షణమే ఓజిలి తహశీల్దార్ లాజరస్‌కు విఆర్‌ఒ సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అధికారులు అవినీతికి పాల్పడినా, విధుల్లో నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు. ఓజిలి మండలంలోని వివిధ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష చేశారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, గర్భిణీల వివరాలపై యాప్ ద్వారా నమోదైన వివరాలను ఆరా తీశారు. 27 మంది గర్భిణీలు సచివాలయ పరిధిలో ఉన్నారని తెలియజేయగా ఆన్‌లైన్‌లో 23 మందే ఉన్నాయని, మిగిలిన వాటిని ఎందుకు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బరువు తక్కువ, ఎదుగుదల లేని పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాయపాలెం గ్రామంలో 150 ఎకరాలకు ఈ క్రాప్ ఈకెవైసి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పదో తరగతి క్లాస్ రూములో పిల్లలకు కలెక్టర్ పాఠాలను బోధించి కొంతసేపు టీచరయ్యారు. ఇంగ్లీష్ బోధన తదితర అంశాలపై పిల్లలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, డిఎల్‌డిఒ సుశీలదేవి, డిఆర్‌డిఎ పీడీ జ్యోతి, డిఎంహెచ్‌ఒ శ్రీహరి, సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి చెన్నయ్య, తహశీల్దార్ లాజరస్, ఎంపిడిఒ రజనీకాంత్, ఎంఇఒ శైలజ పాల్గొన్నారు.

సిఎంఒ స్టిక్కర్ వాహనం మాడ వీధుల్లోకి రాలేదు : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల: సిఎంఒ స్టిక్కరు గల వాహనం శ్రీవారి ఆలయ మాడవీధుల్లోకి ప్రవేశించిందని మంగళవారం కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తలు వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో ఖండించింది. ఆలయ మాఢ వీధుల్లోకి ప్రైవేట్ వాహనాల రాకపోకలను టిటిడి నిషేధించింది. ప్రముఖుల వాహనాలను వాహనమండపం పక్కన గల సెక్యూరిటీ గేటు వద్దకు మాత్రమే అనుమతిస్తారు. వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ఇవ్వడం మంచిది కాదని, భక్తులు ఇలాంటి వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

ఎంపి వినతులు వింటారా..?

రైల్వే అభివృద్ధికి నిధులేవి..?

బడ్జెట్‌లో ఎంపిల వినతులపై స్పందిస్తారా...



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైల్వే బడ్జెట్‌లో ప్రతిసారీ రిక్తహస్తమే చూపుతోంది. సామాన్యులు ప్రయాణించేలా రద్దీకి అనుగుణంగా రైళ్లు లేవన్నది వామపక్షాల ఆరోపణ. ఎక్స్‌ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీలు నామమాత్రంగానే ఉండడంతో అవి కిక్కిరిసి ఉంటున్నాయి. సామాన్య ప్రయాణికులకు ఆ బోగీల్లో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. బుధవారం కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు న్యాయం జరుగుతుందా? అని వేయి కళ్లతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాల ఎంపిలు సైతం తగిన ప్రాధాన్యత కల్పించాలని మొరపెట్టుకుంటున్నారు. నడికుడి- శ్రీకాళహస్తి, కడప - బెంగుళూరు రైల్వే ట్రాక్ పనులు సకాలంలో పూర్తి కావడం లేదు. తిరుపతి - రేణిగుంట - చెన్నయ్ మూడో లైన్ వేయడానికి సర్వే పనులు పూర్తయ్యాయి. నిధులు కేటాయించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటా ఇవ్వకపోవడం వల్ల ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని రైల్వే జనరల్ మేనేజర్ ఎంపిల సమావేశంలో చెప్పడం గమనార్హం. తిరుపతి రైల్వేస్టేషన్ దక్షిణం వైపు అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాల్సి ఉంది. అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేస్తామన్న ప్రకటన 2007 నుంచి కలగానే మిగిలింది. ప్రయాణికుల ద్వారా రైల్వేకు ఏడాదికి 130 కోట్ల ఆదాయం వస్తున్నా, సౌకర్యాల కల్పనలో ఫైళ్లు కదలనంటున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్లాట్‌ఫామ్‌లపై టచ్‌స్క్రీన్‌లు కూడా పనిచేయని దుస్థితి. సిఆర్ఎస్ అభివృద్ధి మాటమాత్రంగానూ లేదు. కాట్పాడి-ధర్మవరం మార్గంలో మరిన్ని రైళ్లు నడపాలన్న విజ్ఞప్తులు వినే దిక్కులేదు. ఈ మార్గంలో రైళ్లు నడపడం వల్ల తమిళనాడు, కర్నాటక ప్రజలకు, వ్యాపారులకు ఉపయోగకరంగా ఉంటుంది. నెల్లూరులో ఖాళీగా ఆరు గంటలసేపు ఉండే సింహపురి ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతికి పొడిగించాలని ప్రయాణికులు కోరుతున్నారు. తిరుపతి - ఢిల్లీ మధ్య సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను ఆరు రోజులు నడిపితే ఉత్తరాది నుంచి శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుంది. తిరుపతి - బెంగుళూరు మధ్య ఇంటర్‌సిటీ హామీ నెరవేరలేదు. జనతా ఎక్స్‌ప్రెస్‌ల పునరుద్ధరణ లేదు.

తిరుపతి ఎంపి గురుమూర్తి ప్రతిపాదనలివే..



తిరుపతి ఎంపి గురుమూర్తి పలు ప్రతిపాదనలను ప్రతిపాదించారు. తిరుపతి - రేణిగుంట జంక్షన్ల మధ్య ఉన్న తిరుచానూరు రైల్వేస్టేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. రేణిగుంట రైల్వే జంక్షన్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి నెం. 171 నుంచి 175 వరకు 1200 మీటర్ల పొడవునా సరైన నీటి పారుదల సౌకర్యం లేదు. రైలుమార్గం పక్కనే ఉన్న నీటి కాలువలో పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు నిలిచిపోతోంది. రైళ్ల నిలుపుదల గురించి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో నిలిపేసిన రైళ్లను ఇంతవరకూ పునరుద్ధరించలేదని పేర్కొన్నారు. వెండోడు స్టేషన్‌లో కృష్ణా ఎక్స్‌ప్రెస్, పూరి, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లు ఆపాలని కోరుతున్నారు. తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ వద్ద నిలపడం ద్వారా యూనివర్సిటీలలో చదివే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. మల్టీమోడల్ కార్గో టెర్మినల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

త్వరలోనే తిరుపతికి వందేభారత్ రైలు...?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఇప్పటికే తెలుగు రాష్ట్రాల మధ్య ఒక వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ రైలును గత సంక్రాంతి రోజున ప్రధాని నరేంద్ర మోదీ సికింద్రాబాద్‌లో ప్రారంభించారు.మొదటి వందేభారత్ రైలు అందుబాటులోకి వచ్చిన నెల రోజులకే తెలుగు రాష్ట్రాలకు మరో రైలును అందించబోతుంది కేంద్రం. ఈ సారి సికింద్రాబాద్-తిరుపతి మధ్య ఈ రైలు నడవనుంది. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు హైదరాబాద్ నుంచి ఎక్కువ మంది తిరుపతి వెళ్తుంటారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రద్దీకి అనుగుణంగా కొన్నిసార్లు రైళ్ల సంఖ్య పెంచుతున్నా సరిపోవడం లేదు. దీంతో వందే భారత్ రైలు ప్రవేశపెడితే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని రైల్వే శాఖ భావిస్తోంది. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్-తిరుపతి మధ్య మరో వందే భారత్ రైలును ప్రారంభించేందుకు దక్షిణమధ్య రైల్వే శాఖ సిద్ధమవుతోంది. రాబోయే ఫిబ్రవరిలోనే ఈ రైలును ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే సికింద్రాబాద్-తిరుపతి మధ్య ఆదివారం ట్రయల్ రన్ పూర్తైంది. ఈ రెండింటి మధ్య నాలుగు మార్గాలుండగా, సికింద్రాబాద్-విజయవాడ-నెల్లూరు-తిరుపతి మార్గంలో రైలు నడపాలని నిర్ణయించారు. చెన్నై నుంచి వచ్చిన రైలుతో అధికారులు ట్రయల్ రన్ పూర్తి చేశారు. ఫిబ్రవరిలో మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఈ రైలును ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎనిమిది వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలకు ఒకటి కేటాయించారు.సికింద్రాబాద్-తిరుపతి మార్గంలోని రైలు తొమ్మిదవది అవుతుంది. ఈ ఏడాది చివరి నాటికి 70 వందే భారత్ రైళ్లను తీసుకురావాలని కేంద్రం లక్ష్యంగా నిర్ణయించుకుంది. రాబోయే మూడేళ్లలో మొత్తం 400 రైళ్లు అందుబాటులోకి వస్తాయి. ఇవి దేశంలోనే ఆధునిక రైళ్లు. అవి కూడా పూర్తి స్వదేశీ తయారీ రైళ్లు కావడం విశేషం.



కార్మికుల సమస్యలు పదిరోజుల్లో పరిష్కరిస్తా..!

మున్సిపల్ కమిషనర్ హామీతో దీక్షలు విరమణ

ప్రజాశక్తి - గూడూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడంతో, రెండు రోజులుగా చేపట్టిన దీక్షలను మంగళవారం కార్మికులు విరమించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు గత రెండు నెలలుగా జీతాలివ్వకపోవడం, ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా వారి నుంచి స్పందన లేకపోవడంతో రెండు రోజులుగా కార్యాలయం ముందు రిలేదీక్ష చేపట్టారు. వీరి దీక్షలకు టిడిపి, జనసేన, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ తన సిబ్బందిని రిలేదీక్షల దగ్గరకు పంపించారు. వారు మాట్లాడుతూ పది రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని, కమిషనర్ పంపిన మినిట్స్ కాపీని చదివి వినిపించారు. కార్మికులు సానుకూలంగా స్పందించి దీక్ష విరమించారు. రెండు నెలల వేతనాలు, మెటీరియల్స్, పనిముట్లు ఇవ్వాలని, లేనిపక్షంలో 11వ రోజు తిరిగి దీక్ష చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళల పట్ల అసభ్యంగా చెప్పలేని పదజాలంతో



దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతున్న నాయకులు ఎన్.యాదగిరి

దూషిస్తున్న బాబూరావు, కాశీరత్నం మేస్త్రీలను వెంటనే విధులనుంచి తప్పించాలన్నారు. ఇద్దరు మేస్త్రీలపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అప్పటివరకూ పనుల్లోకి వెళ్లేది లేదని ఖరాఖండిగా చెప్పారు. కమిషనర్ దృష్టికి తీసుకెళతామని కార్మికులకు నచ్చజెప్పారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నెల్లూరు యాదగిరి మాట్లాడుతూ హెల్త్ అలవెన్స్‌లు ఇంతవరకూ ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. కమిషనర్‌కు మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పది నిమిషాలు మాట్లాడే సమయం లేదా? ఇతరులను ఏసీ గదుల్లో కూర్చోబెట్టుకుని గంటలు గంటలు మాట్లాడతారని విమర్శించారు. కార్మికుల పట్ల వివక్షచూపడం మంచిది కాదన్నారు. ఏడుగురికి పది నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కక్షసాధింపు చర్యలు మానుకోవాలన్నారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, నాయకులు జోగి శివకుమార్, మణి, ఆర్.శ్రీనివాసులు, బివి రమణయ్య, ప్రసాద్, సురేష్, ముత్యాలయ్య, పుట్టా శంకరయ్య, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి గోపీనాథ్ పాల్గొన్నారు.